తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నారాయణ

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

3 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 168

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తెలంగాణ సమాజమే

# మా కుటుంబం

- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

హైదరాబాద్,

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.-మిగతా 3 లో



## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

- తెలంగాణ పల్లె తనం ఉట్టిపడేలా రూపకల్పన
- హైదరాబాద్ నగర శివార్లలలో సిద్ధమౌతోన్న విగ్రహం
- అత్యంత గోప్యంగా డిజైన్ తయారు

(తరంగాలు హైదరాబాద్,

తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు -మిగతా 3 లో




## 'ప్రగతి'తో పరుగులు

### పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు

న్యూఢిల్లీ,(తరంగాలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని -మిగతా 3 లో



## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

- పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ

(తరంగాలు హైదరాబాద్,

ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు -మిగతా 3 లో



## 'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు

- -నోయిడా వద్ద అడ్డుకున్న పోలీసులు
- -ఢిల్లీ-నోయిడా రహదారిపై నిలిచిన రాకపోకలు

న్యూఢిల్లీ,

పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతులు నేడు 'ఛలో ఢిల్లీ' కార్యాచరణకు కదం తొక్కారు. అయితే, నోయిడాలోని దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద పంజాబ్ రైతులను -మిగతా 3 లో

## అబద్దాలలో

# రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా..
- ఇప్పుడు ఒకలా రేవంత్
- రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల
- రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,(తరంగాలు

పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. -మిగతా 3 లో






## సుప్రీంకోర్టులో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ,(తరంగాలు

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ -మిగతా 3 లో

## ఏ అంశంపైనైనా


# ప్రజలు చెప్పిందే ఫైనల్



- -ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి
- -ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు
- -మెరుగైన సేవల కోసం నేరుగా అభిప్రాయ సేకరణ
- -ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలి
- -నాణ్యమైన సేవలకై ప్రజలు ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలి
- -ప్రజలను కోరిన ఏపీ సీఎం చంద్రబాబు
- -ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయం

(తరంగాలు అమరావతి,

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త నిర్ణయాన్ని తీసుకుంది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నది ఆ నిర్ణయం. ఆ ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు, కొనసాగించాలని ముఖ్యమంత్రి తాజా -మిగతా 3 లో



## రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

- ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం
- నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు

(తరంగాలు న్యూఢిల్లీ,

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాలపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం, -మిగతా 3 లో

## కేసీఆర్ ఒక మొక్క కాదు.. వేగుచుక్క : కవిత



**హైదరాబాద్,(తరంగాలు**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి%ౌ% ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.

## ఇండియా కూటమి ఎంపీల కీలక సమావేశం

తృణమూల్ దుమ్మా



**న్యూఢిల్లీ,(తరంగాలు**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అదానీ అంశం, యూపీలోని సంభల్ హింసాకాండ ఘటనలు కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుపడుతుండటంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. అయితే, ఈ కీ మీటింగ్‌ను కూటమిలో భాగంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ దాటవేసింది. సోమవారం పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో ఎంపీలంతా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఉభయసభల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎదుర్కొనే వ్యూహంపై తీవ్రంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే, ఈ కీ మీటింగ్‌కు తృణమూల్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత, మణిపూర్ అంశం సహా ఆరు కీలక అంశాలను మాత్రమే పార్లమెంట్‌లో లేవనెత్తాలనుకుంటున్నట్లు ఆ పార్టీ (తృణమూల్) వర్గాలు తెలిపాయి. కానీ కాంగ్రెస్ మాత్రం అదానీ వ్యవహారంపై మాత్రమే ఒత్తిడి చేయాలనుకుంటోందని.. దీంతో నేడు ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశానికి హాజరుకావడం లేదని ఆ పార్టీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. తమ ప్రధాన అంశాలు ఎజెండాలో లేనప్పుడు సమావేశానికి హాజరు కాబోమని తృణమూల్ నేతలు స్పష్టంగా తెలి పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

# అక్కకు హతమార్చిన తమ్ముడు..





**-మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య**
**-కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు**
**-రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన**
**-నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి**

**హైదరాబాద్,(తరంగాలు**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్?లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.' అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.

# వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య





**ములుగు,ొ(తరంగాలు**

ములుగు జిల్లా వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. అయితే ఏటూరునాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరు కొనసాగింది. ఇరువర్గాల మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు. తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు సమీప గ్రామాల ప్రజలు చెప్తున్నారు. చెల్పాక పంచాయతీ పరిధిలోని పోలుకమ్మ వాగు గొత్తికోయగూడేనికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం పుల్లలమెద తోగు సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ శబరీశ్ పరిశీలించారు. మృతుల్లో నర్సంపేట-ఇల్లందు ఏరియా దళ కమాండర్ కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), డివిజన్ కమిటీ సభ్యుడు ఏగోలోపు మల్లయ్య అలియాస్ కోటి (43), ఏరియా కమిటీ సభ్యురాలు ముసకి జమున (23), ఏరియా కమిటీ సభ్యుడు కరుణాకర్ (22) ఉన్నట్టు ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ వెల్లడించారు. మిగిలిన వారిని గుర్తించాల్సి ఉన్నదని చెప్పారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఒకరోజు ముందు మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ దెబ్బ కోలుకోలేని దెబ్బతగిలింది.

# అట్టహాసంగా జరిగిన ప్రజా ప్రభుత్వ విజయోత్సవాలు



**-అద్భుతంగా సాగిన నృత్య రూపక కళా ప్రదర్శనలు**
**-ఖిలా వరంగల్ మధ్య కోట కీర్తితోరణాల ప్రాంగణంలో వైభవంగా విజయోత్సవాల నిర్వహణ**





**వరంగల్ ప్రతినిధి , 2 డిసెంబర్(తరంగాలు**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పాటు పడుతూ సమర్ధవంతంగా అమలు చేస్తున్న పథకాలను తమ కళారూపాల ద్వారా అద్భుతంగా వివరిస్తూ ఆలేఖ్య పుంజాలా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం ఖిలా వరంగల్ లోని మధ్య కోట కీర్తితోరణాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, తెలంగాణ రాష్ట్ర నృత్య నాటక అకాడమీ కార్యదర్శి మనోహర్ ముఖ్య అతిథులుగా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బోసువర్ణ సురేష్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా బృందం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా నృత్య రూపక కళా ప్రదర్శనలతో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు ,.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కరింప జేస్తూ వివరించిన తీరు వీక్షకులకు ఆకట్టుకున్నాయి.అంతకుముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో మధ్యకోట కీర్తి తోరణం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో డిపిఆర్ ఆయూబ్ అలీ, డీఈఓ జ్ఞానేశ్వర్,ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, పలువురు కళాకారులు, కళాభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# తెలంగాణ సమాజమే మా కుటుంబం

(మొదటి తరువాయి)

మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే.

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

(మొదటి తరువాయి)

వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తవమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్లెస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది.

# అబద్ధాలలో రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

(మొదటి తరువాయి)

రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్ఆర్ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు, పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహాదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

(మొదటి తరువాయి)

తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల



నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్టలను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

(మొదటి తరువాయి)

దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం%ౌ%ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపోందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.ం

## 'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు

(మొదటి తరువాయి)

పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాది రైతులు ముందుకు రాకుండా పోలీసులు నిలువరించారు. అయినప్పటికీ బారికేడ్లు తొలగించి ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతుల ఛలో ఢిల్లీ నేపథ్యంలో మూడంచెల భద్రత చర్యలు అమలు చేసిన పోలీసులు... రైతులు ముందుకు సాగకుండా ఆపేశారు. పోలీసులు భారీగా వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ షెల్స్ సిద్ధంగా ఉంచారు. అదనపు బలగాలను మోహరించి, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళన కారణంగా ఢిల్లీ-నోయిడా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.

## సుప్రీంకోర్టులో అగ్నిప్రమాదం

(మొదటి తరువాయి)

కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనతో 11వ నంబర్ గదిలో జరగాల్సిన బెంచ్ విచారణలను తాత్కాలికంగా రద్దు చేశారు.

## రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

(మొదటి తరువాయి)

విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్‌సభలో, 16, 17వ తేదీల్లో రాజ్యసభలో చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపుర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. . ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు.

## ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్

(మొదటి తరువాయి)

ఆదేశాలిచ్చారు.. మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు. అందుకు ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని సూచించారట. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ కావాలని, నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని కూడా ప్రజలను కోరుతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ ఐవీఆర్ఎస్ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్దిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా..? దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి ఇకపై నిరంతరం అభిప్రాయాలు తీసుకోనున్నారు. పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనుందట చంద్రబాబు ప్రభుత్వం. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మణుగూరును పంచాయతీగా ప్రకటించాలి

**-మణుగూరును గ్రామ పంచాయతీ చేయాలని డిసెంబర్ 05 తేదీన స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ప్రజా అభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం..**

**-సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి డిమాండ్**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మణుగూరు అభివృద్ధి అదొగతి పాలు అయిందని, పంచాయతీగా ఉన్న మణుగూరును మున్సిపాలిటీ చేసి సర్వనాశనం చేశారని.. దీనికి పూర్తి బాధ్యత గత పాలకులదేనని మణుగూరు కూ చెందిన సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి ఆరోపించారు. గత పాలకులైన మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు కానీ, ప్రస్తుత శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు గాని ఈ విషయమై మణుగూరును పంచాయతీ చేయాలన్న ఇంకిత జ్ఞానం లేదని వారికి పదవులపై తప్ప ప్రజా పాలనపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. వామపక్ష పార్టీలు సైతం ఆ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలకు తోకల్లాగ మిగిలిపోతున్నాయా తప్ప మణుగూరును పంచాయతీ చేయాలని డిమాండ్ చేసిన పాపాన పోలేదన్నారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మణుగూరును మున్సిపాలిటీ చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ, మణుగూరును పంచాయతీ చేయాలని డిసెంబర్ 05 న స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ప్రజా అభిప్రాయ సంతకాల సేకరణ చేసి గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, గవర్నర్ కి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి అందజేయడం జరుగుతుందని కర్నె రవి తెలిపారు.

# వృద్ధ ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు..

**-జనయేత్రి ఫౌండేషన్ సభ్యురాలు మానస ఉదారత**



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 2(తరంగాలు):**
జనయేత్రి ఫౌండేషన్ సభ్యురాలు మానస సోమవారం అవంతిపురంలోని వృద్ధ ఆశ్రమంలో వృద్ధుల కోసం 15 లీటర్ల ఆవు పాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా మాట్లాడుతూ, పాల వ్యాపారులు ఎక్కువగా పాలు లో నీళ్లు కలిపి లాభం పొందాలని చూస్తారు. కానీ మానస తన ఉదార హృదయంతో వృద్ధులు, నిరాశ్రయుల కోసం అండగా నిలవడం అభినందనీయం” అని తెలిపారు.మానస మాట్లాడుతూ, జనయేత్రి ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు, నిర్భాగ్యులకు సేవ చేయడం గర్వకారణం. ఈ విధమైన కార్యక్రమాల్లో కొనసాగుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను, అని చెప్పారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, జరీనా, మానస, పాల్గొని ఫౌండేషన్ తరఫున తమ అభినందనలు తెలియజేశారు.మానస సేవా కార్యక్రమం వృద్ధులకు నూతన ఆశలు అందించింది. జనయేత్రి ఫౌండేషన్ సభ్యుల దాతృత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం.

# సంఘం డైరీకి వ్యతిరేకంగా పాడి రైతుల ఆందోళన..





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 2(తరంగాలు):**
మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సంఘం డైరీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో వీటి డైరీగా ఉన్న ఈ సంస్థను బ్యాంక్ బకాయిల కారణంగా వేలంలో సంఘం డైరీ యాజమాన్యం దక్కించుకుంది. అయితే, లక్షల రూపాయల బకాయిలను చెల్లించకుండానే డైరీ ప్రారంభించేందుకు ప్రయత్నం చేయడంపై పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వందలమంది రైతులు డైరీ వద్ద నిరసన తెలుపుతూ బైఠాయించారు. బకాయిలను పరిష్కరించకుండా ప్రారంభం చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు, సెక్యూరిటీ సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొన్ని చోట్ల తోపులాట కూడా జరిగింది. రైతుల ప్రాతినిధ్యాలు రూ.30 కోట్ల ఆస్తులను తక్కువ ధరకు కొనుగోలు చేయడంపై ఆందోళన వ్యక్తం చేశాయి.ప్రజల ఇబ్బందులు: ఆందోళనల కారణంగా ట్రాఫిక్ జామ్ అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితులపై సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి





**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**




**వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 2,(తరంగాలు):**
ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి ,వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు 10,011 కాగా 9,347 దరఖాస్తులను పరిష్కరించడమైనదని, సోమవారం జరిగిన ప్రజావాణి దరఖాస్తులో కలిపి 772 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 108 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, జిల్లా కలెక్టరేట్ సూపరిటెండెంట్ 6, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 5, పోలీస్ శాఖ 2, జిల్లా విద్యాశాఖ 4, జిల్లా, వ్యవసాయశాఖ 1, జిడబ్ల్యూసి 8, రీజనల్ కోఆర్డినేటర్స్ 1, జిల్లా ఉపాధి శాఖ 2, డిస్ట్రిక్ సివిల్ సప్లై 3, డిఆర్డిఓ 17, లీడ్ బ్యాంకు మేనేజర్ 2, జిల్లా పంచాయతీ శాఖ 2, బీసీ సంక్షేమ శాఖ 1, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ 1 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడు జీళ్ళచెరువుకు రానున్న మంత్రి పొంగులేటి

**-కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సంబరాల్లో పాల్గొననున్న మంత్రి.**

**-వరి కొనుగోలు కేంద్రం తో పాటు సభాస్థలాన్ని పరిశీలించిన**

**-కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,**



**పాలేరు ఆర్సీ.02డిసెంబర్.(తరంగాలు )**
నేడు పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో “ఏడాది పండుగ” కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా అతిథిగా రానున్నారు.ఈ సందర్భంగా సభాస్థలాన్ని కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అవుతున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో “ఏడాది పండుగ” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,సంబంధిత అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం 2.30గంటలకు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే 37లక్షల మంది రైతులకు నాల్గు విడతలుగా రుణమాఫీ అమలు చేయడం, వరి పంటకు బోనస్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ “రైతు పండుగ” కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావోస్తున్న సంధర్భంగా “ఏడాది పండుగ”ను జరుపుకుంటున్నామని తెలిపారు. ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం రైతు రుణమాఫీ పై, వరి ధాన్యంపై రైతులతో మంత్రి ముచ్చటిస్తారని, అక్కడే ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకుని రైతు సంబరాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటం తో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, యువజన విభాగం నాయకులు గోపి సింహాద్రి, సీనియర్ నాయకులు కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఐకేపీ గ్రామదీపిక నాగమణి, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ రైతులు బాలబోయిన సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# భీమలింగం కాలువ సాధన కోసం పోరాడిన అంజిరెడ్డి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**




**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 02(తరంగాలు) :**
అమరజీవి గుర్రం యాదగిరి రెడ్డి నాయకత్వంతో భీమలింగం సాధన కోసం సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారని లింగరాజుపల్లి గ్రామాన్ని సస్య శ్యామలంగా నీరు అందించుటకు ఎంతో కృషి చేసినారు.సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కామ్రేడ్ ఎడ్ల అంజిరెడ్డి సంతాప సభ సందర్భంగా అన్నారు.ఏ ఆర్, కె ఆర్ నాయకత్వంలో అడ్డగూడూరు భూ పోరాటంలో పాల్గొని నిరుపేదలకు భూములు పంపిణీ చేశారని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఇండ్లు ఇప్పించారని అన్నారు. అంజిరెడ్డి గ్రామ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అదేవిధంగా అంజిరెడ్డి సింగిల్ విండో బ్యాంక్ వైస్ చైర్మన్ గా ఇక్కడి రైతులకి అనేక పంట రుణాలు ఇప్పించారని ఈ సందర్భంగా అన్నారు. ఈ సంతాప సభకు అధ్యక్షులుగా బుచ్చి రెడ్డి వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, నాయకులు లక్ష్మీ నరసయ్య, జిల్లా అధ్యక్షులు మహేష్, జక్క దయాకర్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, సలిగంజి వీరస్వామి, సోలిపురం లింగారెడ్డి, భాష బోయిన జన్నయ్య, ఆంబోజు రాములు, ఏనుగు యాదిరెడ్డి,భాష బోయిన సర్వేయ్యా,ఎండి నయీమ్, సుద్దాల సాయికుమార్, మారుపాక జ్ఞానేశ్వర్,ప్రజానాట్యం మండలి బృందం అధ్యక్షులు భూసి పాక నరసింహ, కట్ల యాదగిరి, హేమలత, శౌరి, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగపై మాలల అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**-దళిత, బహుజన ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్..**



**పాలేరు ఆర్సీ .02 డిసెంబర్ (తరంగాలు):** మంద కృష్ణ మాదిగ పై మాలలు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని దళిత బహుజన ఐక్యవేదిక నాయకుడు కొమ్ము ప్రసాద్ అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని పాత జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని కించపరిచే విధంగా ఆదివారం జరిగిన మానవ సింహ గర్జన మహాసభలో వక్తలు మాట్లాడటం బాధాకరం అన్నారు. సామాజిక న్యాయం అంటే ఏమిటో మాలలు వివరించాలని సవాల్ విసిరారు. నిత్యం అంబేద్కర్ వాదులమని చెప్పుకుంటున్న మాలలు తెలిపిన విధంగా రిజర్వేషన్ ఫలాలు సమానంగా పంచుకోకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో తెలపాలన్నారు. రిజర్వేషన్ ఫలాలు ఒక్క కులమే అనుభవించడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. అంబేద్కర్ చెప్పిన విధంగా సామాజిక న్యాయం అంటే అట్టడుగునా ఉన్న కులాలకు కూడా రిజర్వేషన్ ఫలాలు అందాలనేదే ముఖ్య ఉద్దేశం అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ నిర్వహించిన సభలు, బహిరంగ సభల్లో మందకృష్ణ మాదిగ ఏనాడైనా మాలలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని తెలియజేశారు. ఏ సభలోనైనా మాలలను మా సోదర వర్గం అనే సంబోధించారు తప్ప ఎప్పుడూ కూడా అనుచితంగా వ్యాఖ్యలు చేయలేదని గుర్తు చేశారు. అలాంటి మందకృష్ణ మాదిగ పట్ల మాలలు అత్యంత దుర్మార్గమైన భాష వాడారని దుయ్యబట్టారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీంకోర్టు మరి అలాంటి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాలలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. వారికి రాజ్యాంగం అమలుపట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఇరుగు రంగ మాట్లాడుతూ సింహగర్జన మహాసభలో మందకృష్ణ మాదిగ పై మాలలు చేసిన వ్యాఖ్యలు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని కోరారు. మందకృష్ణ మాదిగ ఒక సామాజిక శాస్త్రవేత్త అనే వివరించారు. మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాల ఫలితమే నేటి ఆరోగ్య శ్రీ అని గుర్తు చేశారు. ప్రభుత్వాల మెడలు వంచి ఈ రోజు ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్ సౌకర్యం కల్పించిన మహోన్నతమైన నాయకుడు మందకృష్ణ మాదిగని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి తమ సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి కూసుమంచి మండలం అధ్యక్షులు టి మల్లికార్జున్, కార్యదర్శి ఎన్ గోపి, సంఘ నాయకులు జె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలకు వెంటనే పరిష్కారం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలి..

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 2(తరంగాలు):** దామరచర్ల మండలంలోని పనులు నిలిచిపోయిన కొండ్రపోల్ - కేశవాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సోమవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సందర్శించారు. ఇరిగేషన్ అధికారులు, గ్రామస్థులు, రైతులతో కలిసి ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించిన ఆయన, రైతుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తూ, మూడు సంవత్సరాలుగా రైతులకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదు. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును మరో సంవత్సరం లోపు పూర్తి చేయాలని స్పష్టం చేస్తూ, బిల్లుల విషయంలో ఆలస్యం జరుగుతే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడతామని, కానీ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకూడదని చెప్పారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి స్థితి, మిగిలిన పనుల వివరాలు వెంటనే అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో నిజాంపేట్ రాజీవ్ గృహకల్పకు బస్సు సౌకర్యం



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప గత 10 సంవత్సరాలనుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతూ గత ప్రభుత్వంలో ఎంతోమంది నాయకులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకొనే పరిస్థితి లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వారి బాధలను విన్నపించుకోగా కూకట్ పల్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కలిపించించారు ఈ సందర్భంగా కాలనీ వాసులు హన్మంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ హయంలో నిర్మించిన రాజీవ్ గృహ కల్ప కాలనీకి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలలో బస్సు సౌకర్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేసారు. అదే విదంగా ప్రభుత్వ చౌకదరల దుఖానాన్నీ సందర్శించి గడిచిన మొదటి సం.. లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు అంజద్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి , రాంచందర్ నాయక్, రవి, మర్తమ్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్టంలో నూతన అక్రిడిటేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని విజ్ఞప్తి

**-ఐ అండ్ పి ఆర్ కమీషనర్ కు టీయూ డబ్ల్యూజే వినతి.**




**హైదరాబాద్ తరంగాలు**

తెలంగాణ రాష్టంలో జర్నలిస్ట్ లకు ఇచ్చిన అక్రిడిటేషన్లు కాలపరిమితి ముగిసి రెండు సార్లు మూడు మూడు నెలలు పొడిగించి ఇచ్చిన జర్నలిస్టుల అక్రెడిటేషన్స్ స్థానంలో నూతన అక్రిడిటేషన్స్ ను వెంటనే జారీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సచివాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ సూచన మేరకు రాష్ట్ర కమిటీ నాయకులు కమిషనర్ ను కలిసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న జాప్యాన్ని కమిషనర్ దృష్టికి ఈ సందర్భంగా తీసుకొచ్చారు. నిజానికి ఆరు మాసాల క్రితమే గతంలో జారీచేసిన కార్డుల పరిమితి ముగిసిన నేపథ్యంలో నూతన కార్డులను జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ,కానీ వివిధ కారణాల రీత్యా దానిని ఇప్పటికే రెండు దఫాలుగా వాయిదా వేసి పొడిగించడం జరిగిందని వివరించారు. తద్వారా ప్రతి మూడు మాసాలకు ఒకసారి బస్సు పాస్ రెన్యువల్ చేసుకోవటం, కార్డులపై స్టిక్కర్ అంటించుకోవడం జర్నలిస్టులకు ఒక ప్రహసనంగా మారిందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మధ్యకాలంలో 239 జీవో కు సంబంధించి, నూతన మార్గదర్శకాలను రూపొందించడానికి గాను ఒక కమిటీని వేశారు కాబట్టి ఈ కమిటీ నివేదికను సత్వరమే ఇవ్వాలని కోరారు. సంబంధిత శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో నూతన అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, తద్వారా నూతన కార్డులను జారీచేయాలని ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం సభ్యులు కోరారు. త్వరలోనే విధి విధానాల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్డులను జారీ చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఉపాధ్యక్షులు రమేష్ హజారీ, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, కోశాధికారిపి.యోగనంద్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లు ఉన్నారు.

# పథకాల ప్రచారంలో టిఆర్ఎస్ కళాకారుల సేవలు అభినందనీయం

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా**



**వరంగల్ ప్రతినిధి, 02డిసెంబర్ (తరంగాలు ):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కళాజాత ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా కాశీబుగ్గ నుండి ఓ సిటీ మైదానం వరకు 2కే వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన పాటలను కలెక్టర్ విని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవ యాత్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా టి ఎస్ ఎస్ కళాకారులు అభివృద్ధి సంక్షేమ పథకాలను పాటల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 9 వరకు నిర్వహించనున్న విజయోత్సవాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆయూబ్అలి, డివైఎస్ఓ సత్యవాణి, కళాకారులు అంకం రామనాథం, హింగే అరవింద్ కుమార్, రామంచ భరత్, మారముల్లా ఆనందం, తాళ్ల పెల్లి అశోక్ కుమార్, గుగులోతు శాలిని, మాటేటి అనిత, జడల హరిత, మేకల విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఘవభారతి గ్రంథాలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 02(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో రాఘవభారతి గ్రంథాలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గాయకురాలు నిర్మల హాజరైయారు. రాఘవభారతి గ్రంథాలయ అధ్యక్షులు వంగాల రమేష్ మాట్లాడుతూ పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకొని గ్రామ యువకులు గ్రామ ప్రజల సహకారంతో మూడు సంవత్సరాలుగా విజయవంతంగా గ్రంథాలయం నిర్వహిస్తూ అనేక రకాల టాలెంట్ టెస్ట్ లు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిరుద్యోగులకు, పోటీ పరీక్షల అభ్యర్థులకు అవసరమయ్యే కాంపిటేటివ్ పుస్తకాలను సేకరిస్తూ ముందు తరాలకు విజ్ఞానాన్ని అందించే విధంగా గ్రంథాలయానికి తోడ్పడుతున్న దాతలకు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్న రాఘవపురం యువతకు అభినందనలు తెలిపారు. అరుణోదయ గాయకురాలు నిర్మల యువతకు మోటివేషన్ పాటలు పాడారు. గ్రామ మాజీ సర్పంచ్ దొండ కమలమ్మ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తా విద్యార్థులు గ్రంథాలయంలో వుండే పుస్తకాలు చదవాలి విజ్ఞాన వంతులు కావాలి ఉద్యోగం సాధించాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వారికి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవభారతి గ్రంథాలయం కమిటీ ఉపాధ్యక్షులు మూషం సత్యనారాయణ వంగాల శ్రవణ్, ప్రధాన కార్యదర్శి కాటం నరేశ్, సహాయ కార్యదర్శి కలకోటి గోపయ్య చారి, కాటం మహేష్, కోశాధికారి బంటు తిరుమలేశ్, సభ్యులు కొంపల్లి వెంకటేశ్, మహ్మద్ నయీమ్,దొండ వెంకట్ రెడ్డి, కూరెళ్ల సురేష్,సూదగాని ప్రశాంత్,మారుపాక వెంకటేశ్, మహ్మద్ సిద్దిక్ ,యర్కల యతీశ్వర్ గ్రామ ప్రజలు యువత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి ,02డిసెంబర్,(తరంగాలు ):** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.సోమవారం హన్మకొండ లోని ఆనంద నిలయం బాలికల హాస్టల్ పిల్లలకు బాలల హక్కులు-బాల్యవివాహాల నిర్మూలన పై అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కల్పించి పిల్లలచే బాల్యవివాహాలు చేసుకోమని-తమ హక్కులను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని,పిల్లలకు బాల్యవివాహాల వల్ల కలిగే ఇబ్బందుల పట్ల అవగాహన కల్పిస్తే వారే బాల్యవివాహాలను ప్రతిగటస్తారని అన్నారు. బాల్యవివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని,వారికి ఆర్థిక,ఆరోగ్య,విద్యా సమస్యలు తలెత్తుతాయని అన్నారు.అందుకే ప్రతి గ్రామంలో బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టే బాధ్యత మనందరిదని,అందుకు ప్రతి స్వచ్ఛంద సంస్థ,సామాజిక కార్యకర్తలు,మహిళలు,యువత, గ్రామ పెద్దలు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాల్యవివాహాలపై అవగాహన పెంపొందించి,ఈ ఘోరాన్ని సమూలంగా తొలగించాలని కోరారు.అనంతరం పిల్లలకు స్వీట్లు,స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి,సరిత,సిబ్బంది,పిల్లలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన తర్వాత సమాజ సేవలో వుండాలి

-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తమ విధుల నుండి పదవి విరమణ పొందిన అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవలో గడపాలని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచలోని ఎన్ఎండిఎస్ ఉద్యోగి, 3 వార్డు గాంధీనగర్ నివాసి,ఐఎన్టీయూసీ నాయకులు బానోత్ బాలూనాయక్ పదవి విరమణ సందర్భంగా కొత్వాల ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సమాజసేవ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నిత్యం ప్రజలకు చేరువలో వుంటూ,ప్రజాసేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కోనేరు సత్యనారాయణ, ఐ ఎన్ టి యు సి నాయకులు ఎస్ ఏ.జలీల్, మజీద్, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, నూకల రంగారావు, బాలినేని నాగేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, చిన్న పండు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బత్తిని మల్లేష్ గౌడ్ కి ఆర్థిక సహాయం అందించిన గౌడ సంఘం నాయకులు



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 02(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బత్తిని మల్లేష్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆయన కుటుంబ స్థితిగతులను తెలుసుకున్న గౌడ సంఘం నాయకులు ఆయనని పరామర్శించి 23,000(ఇరవై మూడు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్,మండల గౌడ సంఘం అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్,గడ్డం దశరథ గౌడ్,నాయకులు నాతి రాజు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, రంగ స్వామి గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, నాతి బాలరాజు గౌడ్, చేరుకు విష్ణు గౌడ్, రంగ శేఖర్ గౌడ్,మాద సత్తయ్య గౌడ్, బుసిగంపల శివ నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞాపన..

-మారం శ్రీనివాస్..



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 2(తరంగాలు):** పార్లమెంటు సమావేశాలలో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కీలక విజ్ఞాపనలుగౌరవనీయులైన కేంద్ర ప్రభుత్వానికి విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున మరం శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రధాన విజ్ఞాపనలను వివరించారు. ఆయన

**సూచించిన ప్రధాన అంశాలు:**

1. సమగ్ర కులగణన: దేశవ్యాప్తంగా అన్ని కులాల నివాసితులను ఐక్యంగా కలిపే మార్గం సమగ్ర కులగణన అని అభిప్రాయపడ్డారు.
2. చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు: బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లను చట్టసభల్లో కట్టుదిట్టంగా అమలు చేయాలన్న డిమాండ్ చేశారు.
3. మహిళ రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల సబ్ కోటా: మహిళలకు రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
4. విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు: విద్యారంగం, ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు సముచిత రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలి.
5. ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు: కేంద్ర కేబినెట్లో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలి.
6. బీసీ విద్యార్థులకు 100% ఫీజు రియింబర్స్‌మెంట్: బీసీ విద్యార్థులకు పూర్తిగా ఆర్థిక మద్దతు అందించేందుకు జాతీయ స్థాయి ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించాలి.
7. అట్రాసిటీ కేసుల లేకుండా చట్టం అమలు: బీసీలపై అట్రాసిటీ కేసుల నియంత్రణకు కఠినమైన చట్టాలు అవసరమని పేర్కొన్నారు.

విజ్ఞాపన మూలం:మారం శ్రీనివాస్,రాష్ట్ర సహాయ కార్యదర్శి,విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం.ఈ విజ్ఞాపనను కేంద్ర ప్రభుత్వం గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సమస్యల పరిష్కారంలో కాలయాపన చేయొద్దు





-ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలి

-నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆర్సి, 02డిసెంబర్ (తరంగాలు):** ఫిర్యాదుదారులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ అనవసరంగా కాలయాపన చేయకుండా ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా ఫిర్యాదులు పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె పునరుద్ధరించారు. కాగా ఈ సోమవారం (66) మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదును సమర్పించారు. ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం వ్యక్తిగత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అందులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు, భూములకు సంబంధించిన అంశాలు ,తదితర ఫిర్యాదులు ఉన్నాయి.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ అమరెందర్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# నాణ్యత లేని అక్షయ పాత్ర భోజనం







-కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం





**సంగారెడ్డి,02డిసెంబర్,(తరంగాలు):** అక్షయపాత్ర భోజనం బాగుండడం లేదని జిల్లా కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అక్షయపాత్ర భోజనాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అక్షయపాత్రలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టలేకపోతున్నారని,ఉడికి ఉడకని పప్పు అలాగే కూరగాయలు కోయకుండానే వంట చేసి పెడుతున్న పరిస్థితి అక్షయపాత్రలో ఉందని వాపోయారు. విద్యార్థులు అక్షయపాత్ర భోజనం బాగోలేదని చాలామంది విద్యార్థులు తినలేకపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్ గౌడ్, నవీన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన మిర్యాలగూడ...
# కమ్యూనిస్టుల భారీ ర్యాలీ..!




**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 2(తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం నల్లగొండ జిల్లా మహాసభలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్పీ క్యాంపు వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బహిరంగ సభ నిర్వహించారు.

**సభలో పాల్గొన్న నేతలు మరియు వారి ప్రసంగాలు:**

1. బీవీ రాఘవులు: వ్యవసాయ రంగ సమస్యలు, కార్మికుల హక్కులపై తీవ్ర విమర్శలు.
2. జూలకంటి రంగారెడ్డి: ప్రభుత్వ ప్రజా వ్యతిరేక



విధానాలపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ఉద్యమానికి పిలుపు.

3. ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి: స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, కమ్యూనిస్టు ఉద్యమ బలాన్ని గురించి చర్చించారు.
4. మల్లు లక్ష్మి, చెరుపల్లి సీతారాములు: మహిళా సాధికారత, సామాజిక న్యాయం అంశాలను ప్రస్తావించారు.

అన్ని స్థాయి నాయకులు:డబ్బికార్ మల్లేష్, తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, వీరెపల్లి వెంకటేశ్వర్లు, రెమడాల పరశురాములు, రవి నాయక్, వీరాచారి, మల్లు గౌతమ్ రెడ్డి, పాండు, పుచ్చకాయల నర్సిరెడ్డి, బండ శ్రీశైలం.సభ విశేషాలు:సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టుల పిలుపు జనసామాన్యులలో విశేష స్పందన కలిగించింది. బహిరంగ సభలో ప్రజల పాల్గొనడం ర్యాలీ విజయవంతతను నిరూపించింది.

## పలు దొంగతనాల కేసులలో ఉన్న
# నేరస్తుడు అరెస్టు, రిమాండ్ కు తరలింపు

**-డిఎస్పి కె శివరామ్ రెడ్డి**

**నల్గొండ ఆర్సీ ,02డిసెంబర్,(తరంగాలు ):** పలు దొంగతనాల కేసులలో ఉన్న నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి కె శివరామ్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదిరాలు అయిన నల్గొండ పట్టణానికి చెందిన మంచికంటి లక్ష్మమ్మ ఇంటిలో అక్టోబర్ 24న రాత్రి సమయంలో ఇంటిలో ఉన్న సాయి బాబా గుడిలో గుర్తు తెలియని దుండగులు గుడిలో ఉన్న ఒక తులం బరువు గల వెండి చైన్,రెండు తులాల బరువు గల వెండి లాకెట్,గుడిలోని హుండీ పగులకొట్టి అందులో ఉన్న సుమారు 4000/- రూపాయలను దొంగిలించుకుని వెళ్ళిపోయారు అని ధరఖాస్తు ఇచ్చారు.నల్గొండ 1 వ పట్టణ సబ్ ఇన్స్ పెక్టర్ క్రైమ్ నెంబర్ 280/2024 విభాగము 331(4) , 305(ఏ) బిఎన్ఎస్ (457, 380 ఐపీసీ) లో కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంబించారు. పరిశోదనలో భాగముగా ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న డ్యూక్ బైక్ ని ఆపి డాక్యుమెంట్స్ అడుగగా అనుమానస్పదంగా సమాధానాలు చెప్తూ ఉండటంతో,అదుపులోకి తీసుకుని విచారించగా నల్గొండ పట్టణంలోని మాధవ్ నగర్ కు చెందిన పోలిశెట్టి కార్తీక్ మోటార్ సైకిల్ ను పంజగుట్ట పోలీస్




స్టేషన్ పరిధిలో దొంగతనం చేసినట్లు ఒప్పుకుని, అదే విధంగా నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో మునుగోడ్ రోడ్డులో సాయి బాబా గుడిలో దొంగతనం చేసిన విషయం కూడా ఒప్పుకున్నాడు. అతని నుండి వెండి చైన్,వెండి బిళ్ళను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నేరస్థుడు గతంలో నల్గొండ వన్ టౌన్,టూ టౌన్,సంగారెడ్డి, గుంటూర్,జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిదిలో (06) దొంగతనములు చేసి అరెస్టు అయి బెయిల్ పై బయకు వచ్చిన వెంటనే,జైల్ లో పరిచయం అయిన ధనావత్ తిరుపతితో కలిసి పంజగుట్ట పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం,ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక ఇంట్లో దొంగతనం, నల్గొండిఎస్పి కె శివరామ్ రెడ్డిడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం,ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆటో దొంగతనం,నార్కెటపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో ఇంట్లో దొంగతనం,హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో దొంగతనం మొత్తం(8) చేసినట్లు పేర్కొన్నారు.ఈ నేర ఛేదనలో పాల్గొన్న ఏ.రాజశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి,ఎస్ఐ యు సురేష్ సిబ్బంది విష్ణు,షకీల్, దుర్గయ్య సైదులును డీఎస్పీ అభినందించారు.

## కుష్టు రహిత సమాజానికి కృషి చేయాలి


**డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్.బి.సాంబశివరావు**



**వరంగల్ ప్రతినిధి,02 డిసెంబర్(తరంగాలు ):** కుష్టు రహిత సమాజ నిర్మాణానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్.బి.సాంబశివరావు అన్నారు.సోమవారం దేశాయిపేటలోని ఎమ్.హెచ్.నగర్ లో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్.బీ.సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి ఏం. డి.టి.చికిత్సను వాడితే వ్యాధిని దానివల్ల కలిగే అంగవైకాల్యాలను నివారించవచ్చునని తెలిపారు. శరీరం పై తెల్లని ఎర్రని రాగి రంగు మచ్చలు ఆ మచ్చలపై స్పర్శ లేకుండా మొద్దుబారి ఉండడం వల్ల కుష్టి వ్యాధికి భావించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిని సంప్రదించి సరియైన చికిత్స మందులను వాడాలని పేర్కొన్నారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని,అని రోగాల వల్లే ఇది ఒకటే అని పాపాల వల్ల దేవుడు శాపం వల్ల రాదని కుష్టి వ్యాధి లెప్రి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. కుష్టి వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ సహాయంగా 8000 ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.గాంధీజీ కలలుగన్న కుష్టు రహిత సమాజ స్థాపనలో మనమంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. మోహన్ సింగ్ ,జిల్లా ఫిజియోథెరపిస్టు నరసింహారెడ్డి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్.టి. భరత్ కుమార్ ,డి.పి.ఎమ్.ఓ అనుపమ ,సూపర్వైజర్ జన్ను కొర్నేలు, ఎం.ఎన్.ఓ. కుమారస్వామి,ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**-ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ న్యాయవాది ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్**



**ఆత్మకూరు,02డిసెంబర్,(తరంగాలు):** ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లె గ్రామానికి చెందిన గుండాల భయన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు 4,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు .గుండాల భయన్న కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసి శ్రీనివాస్,మాదాసి సాంబయ్య,గుండాల మోహన్,మాదాసి సారంగం,గుండాల మల్లస్వామి, మాదాసి సిద్ధార్థ,మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గీసుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై శాశ్వత రేకుల పందిరి నిర్మాణం

**-రూ1,00,116 విరాళం అందజేసిన పెగళ్ళపాటి గీత లక్ష్మీనారాయణ దంపతులు**



**గీసుకొండ,02డిసెంబర్,తరంగాలు:** గీసుగొండ గ్రామంలోని చారిత్రక పుణ్య క్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట మీద శాశ్వత రేకుల పందిరి షెడ్డు నిర్మాణానికి,గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ దంపతులు రూ1,00,116/- ల బృహత్తర విరాళాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో గీసుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం జాతర చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి,శ్రీ బసవేశ్వర శివాలయం చైర్మన్ చాడ సంజీవరెడ్డి,దేవాలయ కమిటీ సభ్యులు రామా కుమారస్వామి,యాదగిరి లక్ష్మణ్ గురుస్వామి,ముల్క ప్రసాద్ వాజపేయి పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ లో చేయూత పించనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని,బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్ కు చెందిన ఎం.వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని,



వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం.సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని,ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని,ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి,కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కు వినతిపత్రం

**-బోదకాలు బాధితులకు సదరం సర్టిఫికెట్ ఇచ్చి నెలకు పది వేల రూపాయలు ఇవ్వాలి**

**-ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు**



**పాలేరు ఆర్సీ,02డిసెంబర్,తరంగాలు:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామ ఫైలేరియా బాధితులు ఈ సమాజంలో ఎన్నో అవమానాలకు,ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ తమ జీవితాన్ని దుర్భరంగా గడుపుతున్న బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులను రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందని అలాంటి వారిని వికలాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికెట్లు ఇచ్చి నెలకు 10,000 రూపాయలు ఇవ్వాలని సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి వెంటనే బోదకాలు బాధితులను కొత్తవారిని గుర్తించి పెన్షన్ వచ్చే విధంగా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.ఖమ్మం జిల్లాలో సర్వే చేసి బోదకాలు వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు,జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం,బోదకాలు బాధితులు గొర్రెపాటి నాగమ్మ, దారమళ్ళ వెంకన్న,తిమ్మిడి రఘుబాబు,బొల్లం ఉప్పమ్మ,పులిపలుపుల వెంకటమ్మ,పులిపలుపుల ఉమా,గంగరబోయిన ఉప్పమ్మ,గుజ్జ అనసూయ, రామచంద్రు,వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతితో సమావేశమైన ఎంపీ రవిచంద్ర





**న్యూ ఢిల్లీ,02డిసెంబర్,(తరంగాలు):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి,రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ తో సమావేశమయ్యారు. పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న సందర్భంగా రాజ్యసభలోని ఛైర్మన్ ఛాంబర్ కు ఎంపీ రవిచంద్ర సోమవారం ఉదయం వెళ్లి ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్యకు ఘన సన్మానం

**సన్మానించిన ఆర్.పి.ఐ బొజ్జా తారకం రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య**



**నల్లబెల్లి,02డిసెంబర్, తరంగాలు:** ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్యను ఆర్.పి.ఐ బొజ్జా తారకం రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జా తారకం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన బట్టు సాంబయ్యను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్.పి.ఐ బొజ్జ తారకం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆమరణ నిరాహార దీక్ష,వంటావార్పు,దిష్టిబొమ్మల దహనం అనేక కార్యక్రమాలు నిర్వహించి మొట్టమొదటిగా మండల జేఏసీ కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.బట్టు సాంబయ్య పోరును గుర్తించి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు,వరంగల్ జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్,నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు బొట్ల పవన్ సహకరించి జిల్లా కార్యదర్శి బాధ్యతను అప్పగించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అణగారిన వర్గాల ఐక్యవేదిక బాధ్యుడు పరికి కొర్నెల్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు ఎండి సర్వర్ మియా,కాంగ్రెస్ పార్టీ ముచింపుల గ్రామ కార్యదర్శి బొట్ల సాంబయ్య,జిపి సిబ్బంది పులి చక్రపాణి,సుదర్శన్,సమ్మయ్య,దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలు

**-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సత్తుపల్లి:** వేంసూరు మండలం లింగపాలెం గ్రామం లింగపాలెం గ్రామం లో ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా లింగపాలెం గ్రామం లో 49 లక్షలు ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో మీ గ్రామ అభివృద్ధి కీ ఎంతో సహకారం అందించామని,త్వరలో రానున్న స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని గ్రామస్తులకు తెలియజేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో 5 గ్యారంటీ పథకాలు అమలు,ప్రతి పక్షానికి చెంప చెల్లు మనేలా దేశ చరిత్ర లోనే 2 లక్షలు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.మహిళ మణులకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు 500 రూపాయలు కే గ్యాస్ బండ అందిస్తున్న అందుకు గ్రామ,పట్టణ మహిళల్లో పండుగ వాతావరణం... రుణమాఫీ, సన్న రకం వరి ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందించినందుకు రైతు సోదరులు పండుగ చేసుకుంటున్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రారంభించటం జరుగుతుంది అని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ని అందిస్తున్న ఉప ముఖ్య మంత్రి బట్టి, రాష్ట్ర మంత్రి తుమ్మల,మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి...డిసెంబర్ 5 వ తారీకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో జరగబోయే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సత్తుపల్లి నియోజకవర్గం లో గ్రామాల్లో,పట్టణాల్లో సంబరాలు మనం అందరం చేసుకోవాలి అని ఎమ్మెల్యే తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామం లో,పట్టణం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఎమ్మార్వో,ఎంపీడీఓ, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ, పి ఆర్ ఏ ఈ, స్పెషల్ ఆఫీసర్, సి డి పి ఓ, ఎస్సై, ఏవో, ఏఈఓ,వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, జెల్ది జగన్ మోహన్ రావు ,ఎర్రా సత్యం, సురేష్, దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లింగపాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,లింగపాలెం ఇందిరమ్మ కమిటీ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**





**పాలకుర్తి ప్రతినిధి ,02డిసెంబర్,(తరంగాలు ):** నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు కలిశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అక్క బాగున్నావా అంటూ ఝాన్సీ రెడ్డిని అప్యాయంగా పలకరించారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పలకరిస్తూ యంగ్ లీడర్ అంటూ సంబోధిస్తూ పాలకుర్తి ఐలమ్మ అని ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం చేయూతను అందించాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులు రైతుల రుణ మాఫీ,కెనాల్ కాలువలు,పూర్తి రోడ్లు మరమత్తులు, నియోజకవర్గ మార్కెట్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి మేరకు కావాల్సిన నిధులు త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# జిల్లాస్థాయి గణిత పరీక్షల్లో ప్రతిభ చాటాలి.

**ప్రధానోపాధ్యాయురాలు.ఎం శాంతకుమారి.**



**నర్సంపేట ఆర్సి డిసెంబర్ 2 (తరంగాలు):** నర్సంపేట పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ మోడల్ పాఠశాలలో తెలంగాణ మ్యాస్ ఫోరం మండల శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ రెసిడెంట్షియల్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలోగణిత ప్రతిభ పరీక్ష పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల బాలుర విభాగంలో ఎన్. సహర్ష, ప్రథమ బహుమతి, బాలికల హై స్కూల్ విద్యార్థినిలు సిహెచ్ శ్రావణి ద్వితీయ బహుమతి ,జె వర్షిత తృతీయ బహుమతి ,ఎం మణిచందన కన్సోలేషన్, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో కే అఖిల టీజీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ నర్సంపేట వారికి ప్రథమ బహుమతి, ఏం రాంచరణ్ తేజ్ టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ నర్సంపేట ద్వితీయ బహుమతి, కే మేఘం టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేట, కి తృతీయ బహుమతి జోస్టన్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేట కి కన్సోలేషన్, బహుమతులు రావడం జరిగింది. వీరి అందరికీ తెలంగాణ మ్యాస్ ఫోరం పక్షాన ప్రశంసా పత్రాన్ని బహుమతులను జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం శాంత కుమారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే గణిత ప్రతిభ పరీక్షల్లో నర్సంపేట మండలం తరపున బహుమతులు పొందాలని ఆశీర్వదించారు. టిఎమ్ఎఫ్ నర్సంపేట మండల శాఖ గౌరవాధ్యక్షులు ఎస్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలపిల్లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ఉన్నారని కొనియాడారు.నర్సంపేట టిఎంఎఫ్ మండల అధ్యక్షులు పాత శ్యాంప్రసాద్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన నర్సంపేట మండల గణిత ప్రతిభ పోటీలకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శాంత కుమార్ కి అదేవిధంగా మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు అందరికీ మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుని



ఉపాధ్యాయ బృందానికి అందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజేష్ మహిళా కార్యదర్శి సుధావాణి టీఎంఎఫ్ నర్సంపేట మండల బాధ్యులు, సభ్యులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

తరంగాలు
Tharangalu Daily News Paper

# నిర్దేశిత లక్ష్యం మేరకు హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ,ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో అంబులెన్స్ ద్వారా పక్కా కార్యాచరణ ప్రణాళిక తో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలని



తెలిపారు. అంబులెన్స్ లో హెచ్.ఐ.వీ. ధృవీకరణ పరీక్ష నిర్వహణకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంటాయని, పూర్తిగా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.తల్లి కావడం ఒక వరమని, పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మమని ప్రచారం చేయాలని అన్నారు. తల్లికి హెచ్ఐవి పాజిటివ్ వస్తే మందుల ద్వారా పుట్టబోయే బిడ్డకు సంక్రమించకుండా నివారించవచ్చుని, ఈ అంశం విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి రోజు అంబులెన్స్ ఎక్కడ పర్యటిస్తుంది, పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయి మొదలగు నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.బి.కళావతి బాయి, అదనపు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా.డి.రామారావు,డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, జాగృతి ఎన్.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ కె. కొండల రావు, వై.ఆర్.జి.ఎల్.డబ్ల్యూ.ఎస్. డి.ఆర్.పి. -వి. శివ, జనవాని ఎం.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ ఏ. సుందర్ రావు, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ యూనిట్ ప్రతినిధులు డి.సత్యకుమార్, ఎం.నాగయ్య, ఎం.డి.మహమ్మద్ అలీ, వీరయ్య, రామకృష్ణ, జి.జి.హెచ్.కౌన్సిలర్ రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ డి.సురేష్, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరే వారందరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం

**జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నల్లబెల్లి డిసెంబర్ 2 (తరంగాలు):** భారతీయ జనతా పార్టీలో చేరే వారందరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌడగాని రాజేందర్,కౌడగాని జీవన్ కుమార్ బీజేపీ బూత్ అధ్యక్షులు ఈర్ల నాగరాజు అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బిజెపి కండువా కప్పి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోని నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్, గిరిజన మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతూ రాంధన్, మండల నాయకులు భూక్య సారయ్య, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, సోషల్ మీడియా పట్టణ ఇన్చార్జి సామల ప్రవీణ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆర్మూర్ తోలు పరిశ్రమ మరుగునపడ్డది

**కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**ఆర్మూర్,02డిసెంబర్,(తరంగాలు ):** గత బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఆర్మూర్ తోలు పరిశ్రమ నిర్లక్ష్యానికి గురై మరుగున పడిందని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. సోమవారం ఆర్మూర్ లోని తోలు పరిశ్రమ కమిటీ సభ్యులు కొక్కెర భూమన్న ఆధ్వర్యంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆర్మూర్ తోలు పరిశ్రమ కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఆర్మూర్ మండల కేంద్రంలో తోలు పరిశ్రమను గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇక్కడ మరుగునపడ్డ కుట్టుమిషన్లు,బూట్లు,బెల్టు, బ్యాగులకు సంబంధించిన మెటీరియల్స్ పనికిరాకుండా పోతున్నాయని అన్నారు.తోలు పరిశ్రమ అంటే ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ యువతీయువకులకు ప్రోత్సాహాన్ని ఇస్తూ ఎన్నో కుటుంబాలను ఆదుకునే దిశగా ఉండే ఈ తోలు పరిశ్రమను గత ప్రభుత్వం కేసీఆర్ కనుమరుగయ్యేలా, మాదిగలను చిన్నచూపు చూశారని ఆరోపించారు. మాదిగలను అణచివేసే దిశగా గత ప్రభుత్వం చేసిందనడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు.తోలు



పరిశ్రమ అంటేనే ఎన్నో వేల కుటుంబాలకు చేయూతనిచ్చే పరిశ్రమగా చెప్పుకోవచ్చు కానీ గత ప్రభుత్వం యువకులను చెడు వ్యసనాలకు బానిస అయ్యేలాగా చేసిందని కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తోలు పరిశ్రమలను పునః ప్రారంభించి యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా తాము కృషి చేస్తూ స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ విషయంపై పూర్తిస్థాయిలో నివేదిక సమర్పించి పరిశ్రమను ప్రారంభించే దిశగా కృషి చేస్తామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పూర్తి నమ్మకం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్,భవాని రెడ్డి,దుర్గారాజ్,గోపి, గంగాధర్,శివ,భీమదేవరపల్లి ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ





**నర్సంపేట ఆర్సి,02డిసెంబర్, తరంగాలు:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుగ్గొండిలో జిల్లా ఇన్ సిడి కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ రవీంద్ర నాయక్ సమక్షంలో ప్రత్యేకంగా జాతీయ గాలి కాలుష్య నియంత్రణకు సంబంధించిన ప్రత్యేక ర్యాలీని ఆరోగ్య కార్యకర్తలు,ఆరోగ్య శాఖ సిబ్బంది,ఆశ కార్యకర్తలతో నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎన్సిడి కార్యక్రమంను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో డా.కిరణ్ రాజ్.డా.విజయ్, డా.పృథ్వీ రాజు,డా.దుర్గ రాణి,సిహెచ్ఓ సలోమి, హెచ్ఈఓ సాంబయ్య,పి హెచ్ ఎన్ మనోజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ గాలి కాలుష్య నియంత్రణ మన అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పల్లె దవాఖాన వైద్యులు,ఆశలు, ఏఎన్ఎంలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు మెరుగైన వైద్య సేవలు కొరకు మైత్రి ట్రాన్స్ క్లినిక్



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ట్రాన్స్‌జెండర్ల కు సమగ్ర వైద్యం అందించేందుకు మైత్రి ట్రాన్స్ క్లినిక్ విభాగం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేక వైద్య సేవలందించేందుకు మైత్రి ట్రాన్స్ క్లినిక్ కు కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హాస్పటల్ నందు ట్రాన్స్ జెండర్స్ తో మాట్లాడారు. ఇక్కడ ఇంక ఏలాంటి వైద్య సదుపాయాలు కావాల్సి ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్లకు క్లినిక్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ఇందులో భాగంగా ప్రత్యేక వార్డు,ఓపీ సేవలను అందుబాటులోకి తెచ్చామని అన్నారు.జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ట్రాన్స్ జెండర్ల కోసం ఏర్పాటు చేస్తిన మైత్రి క్లినిక్ లో ఓపీ సేవలు వైద్యులు అందిస్తారని తెలిపారు.మైత్రి క్లినిక్ లో సేవలందించేందుకు ప్రత్యేకంగా వైద్యులను నియమించామని, ఇందులో జనరల్ ఫిజిషియన్, నర్సు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు, వార్డులోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని,వీరి కోసం ప్రత్యేకంగా వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.అనంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు నిర్వహించిన ప్రజాపాలన విజయ దినోత్సవ కార్యక్రమం లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. వైద్య వృత్తి దేవుడితో సమానం అని,మీరు భవిష్యత్తులో మంచి డాక్టర్ లుగా ప్రజలకు గొప్ప సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,వైద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జల్లి హైస్కూల్ లో నమూనా గ్రామపంచాయతీ ఎలక్షన్

**మండల విద్యాశాఖాధికారి బైరి సరళ**



**తరంగాలు న్యూస్, చెన్నారావుపేట, 02డిసెంబర్:** చెన్నారావుపేట మండలంలోని జల్లి హైస్కూల్ లో విద్యార్థులకు నమూనా గ్రామపంచాయతీ ఎలక్షన్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖాధికారి బైరి సరళ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నల్లా శ్రీవాణి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ఓటింగ్ విధానం పై అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ ఓటు హక్కును తల్లిదండ్రులు వయోజనులు వినియోగించుకునే విధంగా చేయాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు నిర్వహిస్తున్న మాక్ గ్రామపంచాయతీ ఓటింగ్ సరళిని పరిశీలించారు.విద్యార్థులకు ఓటింగ్ ప్రాముఖ్యత ను వివరించారు.ఎంఈఓ సరళ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామపంచాయతీ ఎన్నికల పై పూర్తిఅవగహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లూరి జగన్మోహన్,వెంకటేశ్వర రావు, నాగేంద్రచారి, సరితా,అశోక్, అనిత,శైలజ, పద్మ,భిక్షపతి,సుభాష్,తదితరులు పాల్గొన్నారు.


తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## రైతు పండుగలో కౌలు రైతులకు ఇచ్చిన హామీల ఊసే లేదు



**పర్వతగిరి,02డిసెంబర్, తరంగాలు :** రైతు పండుగలో కౌలు రైతులకు ఇచ్చిన హామీల ఊసే లేదని అఖిలభారత రైతు సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం క్రితం పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులను గుర్తించి వారికి అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రాతపూర్వకమైన హామీ ఇచ్చారని అన్నారు.ఆరు గ్యారెంటీలో కూడా కౌలు రైతులను జోడించిన కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కౌలు రైతులకు కూడా రైతు భరోసా ద్వారా ఎకరానికి 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు హామీ ఇవ్వడంతో కౌలు రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు పండుగ పేరుతో కౌలు రైతులను విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులను కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే రైతులకు పంట పెట్టుబడి కోసం రైతు భరోసా పథకం ద్వారా రైతుల బ్యాంక్ అకౌంట్ లో నగదు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందగట్ల నరహరి


తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం
Telangana Rashtra Padmashali Sanghan

రాష్ట్ర కుల బంధువులందరికీ నమస్కారంలు.

శ్రీ పెద్దూరి సంజీవరావు గారికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా
శ్రీ మార్త సారంగ పాని రాష్ట్ర కార్యదర్శిగా
శ్రీ కందగట్ల నరహరి గారికి అధికార ప్రతినిధిగా
నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది
ఇది నేటి నుండి అమలులోకి రాగలదు.

వల్లకాటి రాజ్ కుమార్
అధ్యక్షులు



**తరంగాలు/సంగెం** తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రానికి చెందిన కందగట్ల నరహరిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజు కుమార్ సోమవారం రోజున ఉత్తర్వులు జారి చేశారు.ఈ సందర్భంగా నూతన అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ...పద్మశా లీ ల అభ్యున్నతికి పాటుపడుతానని,పద్మశాలీల అభివృద్ధి కోసం,పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.నా నియమానికి సహకరించిన అఖిల భారత పద్మశాలీ సంఘం మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం,తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ బల్నే శరత్ బాబు లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కార్తిక అమావాస్య దివ్యపడిపూజ.పుష్పాభిషేకం.

**మాలే. సుజాత కనకయ్య**



**నర్సంపేట ఆర్సి డిసెంబర్ 2 (తరంగాలు):** సోమవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్ష కార్యవర్గ బృందం కార్య నిర్వహణలో దివ్య పుష్పాభిషేక పడిపూజ ఘనంగా నిర్వహించారు.దాతలు మాలే సుజాత కనకయ్య దంపతుల కుమారులు రవి సరిత, రాజేష్ సునీత, సంతోష్ లక్ష్మి నరేష్ దంపతుల కూతురు అల్లుడు రషీన్ సుమలత కుటుంబ సభ్యులు ఆలయం నుండి నూతన వస్త్రాలు ధరించి స్వామివారి విగ్రహాన్ని దాతల శిరస్సుపై అలంకరణ చేయగా పదునెట్టాంబడి పై ఆశన్నం చేయగా దివ్య పడిపూజ నెయ్యి పాలు పెరుగు, పంచామృతం, చందనం, విభూది అభిషేకలతో అభిషేకం చేయగా రకరకాల పుష్పాలచే అభిషేకం చేయగా స్వామివారి నైవేద్యం శిరస్సుపై ధరించి స్వామివారికి ఆరగిస్తూ మాలాధర స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య చెకులం కృష్ణమూర్తి పాలకుర్తి శ్రీనివాస్ అనంతుల రామనారాయణ భజన శింగిరికొండ వేణుగోపాల్ పెల్లి శ్రీనివాస్ ఆకుల ప్రభాకర్ దొడ్డ వేణు మల్యాల రాజు ఆలయ అర్చకులు గురుస్వాములు ఆలయ గుమస్తా దేశి రాము శ్రీధర్ మంత్రి రాజు దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది అన్న ప్రసాద దాతలు బుచ్చు మాలతి ప్రసాదు దంపతుల కుమారుడు సిద్ధార్థ జన్మదిన వేడుక ఉమాశంకర్ ఇండస్ట్రీస్ రాజపేట కోమండ్ల భూపాల్ రావు,మాదాసి వెంకటేశ్వర్, ఆచార్య డిగ్రీ కాలేజ్ చైర్మన్ జీజుల సాగర్ పాల్గొన్నారు.

# మండల స్థాయి గణిత ప్రతిభా పోటీల్లో మన్నెం స్రవంతికి ద్వితీయ స్థానం





**-మండల గణిత ఫోరమ్ అధ్యక్షులుగోపు ఇంద్ర కర్ణాకర్ రెడ్డి**

**తరంగాలు న్యూస్,చెన్నారావుపేట,02డిసెంబర్:** చెన్నారావుపేట హైస్కూల్ లో మండల స్థాయిలో విద్యార్థులకు గణిత ప్రతిభా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థిని ద్వితీయ స్థానం సంపాదించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిట్టె జ్యోతి,పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, అమీన్ షరీఫ్ లు విద్యార్థిని స్రవంతిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి బైరి సరళ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ సరళ మాట్లాడుతూ విద్యార్థులకు గణితం పట్ల పూర్తి అవగాహన కలిగి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొని గణితం పై పట్టు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. చెన్నారావుపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి గణితశాస్త్ర ప్రాముఖ్యత గురించి పూర్తిగా వివరించారు.మండల గణిత ఫోరమ్ అధ్యక్షులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ గణిత ప్రతిభా పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా ఉపాద్యాయులు కృషి చేయాలని తెలిపారు. మండల స్థాయి గణిత ప్రతిభా పోటీల విజేతలు హైస్కూల్ పాఠశాలల నుండి కేజీబివి పాఠశాల నుండి ఎం అనూష ప్రథమ బహుమతి పొందగా అమీనాబాద్ మోడల్ స్కూల్ నుండి ద్వితీయ బహుమతి మన్నెం స్రవంతి,తృతీయ బహుమతి బి కార్తీక్ లు గెలుపొందారు.జల్లి పాఠశాల నుండి ప్రథమ బహుమతి బి.మధుమతి హైస్కూల్, ద్వితీయ బహుమతి నాగ చైతన్య,జల్లి హైస్కూల్, తృతీయ బహుమతి వి.ఆకాష్,ఉప్పరపెల్లి హైస్కూల్, ఆర్.స్పందన ఉప్పరపెల్లి హైస్కూల్, సి.హెచ్.సౌమ్య చెన్నారవుపేట హైస్కూల్ నుండి గెలుపొందారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు డిసెంబర్ 11 న మామునూరు క్యాంప్ హైస్కూల్ లో నిర్వహించే జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొనాలని గణిత ఫోరమ్ అధ్యక్షులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గణిత ఫోరమ్ మండల ప్రధాన కార్యదర్శి అంగోతు భద్రయ్య,స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి,గణిత ఫోరమ్ సభ్యులు కొక్కొండ రజిని,పుల్లూరి జగన్మోహన్,సతీష్ కుమార్,రమేష్,షరీఫ్,రజిత,సీఆర్పీ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలి రేట్లు పెంచాలి

**-ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి**
**-తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**
**-డిప్యూటీ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత**
**-ఏ ఐ ఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మొడెం మల్లేష్**




**నల్లబెల్లి డిసెంబర్ 2 (తరంగాలు):** మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని,అదేవిధంగా రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో ధర్నా నిర్వహించి మండల డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ కన్నా కు వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం హాజరై మాట్లాడుతూ ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలముగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నది. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత, కరోనా సమయంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న, అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మిక హక్కులను హరించే విధానము. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల మూలంగా, ఒక్కో బస్తాలో 80 కేజీల నుండి 90 కేజీల వరకు నింపుకొని రావటం వలన, హమాలీ కార్మికులకు దిగుమతుల సందర్భంగా, మరియు బెడ్లకు వేసే సందర్భముగా, బట్టి పోసే సందర్భముగా అధిక బరువు మోయలేక అనారోగ్యాల పాలై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయి. కావున వెంటనే ఈ ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల తదిత సౌకర్యాలను కల్పించాలి, 50 సంవత్సరములు నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు, నాయకులు ఐలయ్య, వనయ్య, సాగర్, రవి బిక్షపతి, దేవరాజు, ప్రశాంత్, మధు, రవి, లింగయ్య కుమార్, అశోక్, బాబు, అఖిల్, సునయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన ఎస్.ఐ కుటుంబానికి భద్రత చెక్ ను అందజేసిన సిపి..

**వరంగల్ ప్రతినిధి, 02డిసెంబర్ (తరంగాలు ):** వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొంది గత సెప్టెంబర్ 17వ తేదీన మరణించిన ఎస్. ఐ మొగిలి కుటుంబానికి పోలీస్ భద్రత మంజూరైన 16లక్షల రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా చెక్కును అందజేశారు.మరణించిన ఎస్.ఐ ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు.ఈ కార్యక్రమం ఎ. ఓ రామకృష్ణ పాల్గొన్నారు.



# ప్రజాపాలన విజయోత్సవంలో పాల్గొన్న

# కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్





**-2వ రోజులో భాగంగా వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను శానిటేషన్ సిబ్బందితో కలిసి తొలగించిన కౌన్సిలర్**

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 02 :(తరంగాలు) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 01వ తేదీ నుండి 09వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా పాలన విజయోత్సవాలు సంబరాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా 2వ రోజు భువనగిరి పట్టణ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా శానిటేషన్ సిబ్బందితో వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని,పిచ్చి మొక్కలను,మట్టి కుప్పలను 21 ప్రాంతాలలో గుర్తించి తొలగించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజల నుండి అర్జీలు తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి ఇంటింటికి అందించడం, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందించడం,ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి ప్రైవేట్ ఆస్పత్రులలో పేద ప్రజలకు వైద్యం చేసుకునేటట్లుగా వెసులుబాటు కల్పించడం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు సంవత్సర కాలంలో అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం అలాగే రైతులు పండించిన వడ్లకు సరైన గిట్టుబాటు ధర అందించడంతోపాటు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా అందిస్తూ రైతుల అకౌంట్ లలో వారం రోజులలోనే డబ్బులు పడేటట్లుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుందని అన్నారు.గత పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల అప్పులు చేసి కేసీఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం 60 వేల కోట్ల రూపాయలు మిత్తిలు కడుతూ ఆర్థిక సమస్యలను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ హామీలను చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు బిజెపి టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం అనేక ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిజెపి టిఆర్ఎస్ పార్టీ నాయకులకు అర్థమైందని ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బర్రె నరేందర్ గోపే బాబు బందెల బిక్షపతి ప్రభాకర్ సాయి బర్రె చంద్రకళ దర్గాయి గౌరమ్మ లక్ష్మి భారతమ్మ పుష్ప రాధా మంజుల సరోజ దీప లావణ్య లహరి సంయుక్త రమాదేవి మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ప్రశాంతి వార్డు స్పెషల్ ఆఫీసర్ పొట్ట శ్రీనివాస్ జవాన్ శ్రీధర్ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై తీన్మార్ మల్లన్నకు వినతి



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 2(తరంగాలు):** విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి విద్యుత్ శాఖలో ఉన్న ముఖ్యమైన సమస్యలను వివరించారు. ఆర్టిజన్ ఉద్యోగులు ఏపీ.ఎస్.ఈ.బి రూల్స్ ప్రకారం ఉద్యోగాలు పొందాల్సిన అవసరం ఉన్నప్పటికీ, విద్యుత్ శాఖలో ప్రస్తుతం రెండు రకాల రూల్స్ అమలవుతున్నాయని, ఇది ఉద్యోగుల సమస్యలను పెంచుతోందని స్పష్టీకరించారు. అన్ని ఉద్యోగాలను ఒకే రూల్స్ ప్రకారం అమలు చేయాలని మల్లన్న కి వినతి చేశారు.బిల్ కలెక్టర్లు, పిఏలు, మీటర్ రీడర్స్, ఎస్పీఎం కార్మికులు, లైన్ మెన్ కార్మికులు సహా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న 6000 మంది కార్మికులను కూడా ఆర్టిజన్లుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి మరిన్ని విషయాలను చర్చించినట్టు శ్రీనివాస్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి మహమ్మద్ ఆఫ్రా ఎంపిక



**కేసముద్రం, డిసెంబర్ 2, (తరంగాలు)** ప్రజా పాలన వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో కేసముద్రం మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్నటువంటి 9వ,తరగతి విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రా మొదటి స్థానంలో నిలవడం జరిగింది.సోమవారం రోజున స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం మీద జిల్లా స్థాయిలో నిర్వహించినటువంటి పోటీల్లో మొదటి స్థానంలో అఫ్రా నిలవగా మహబూబాబాద్ జిల్లా డీఈఓ డా.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతిని పొందడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,విద్యార్థిని మరియు గైడ్ టీచర్ ని అభినందిస్తూ హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అఫ్రా ను అభినందించడం జరిగింది.

## రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారిచే విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ



**కేసముద్రం, డిసెంబర్ 2, (తరంగాలు)** ఆత్మకూరి వాగ్దేవి రాంగోపాల్ (యూఎస్ఏ) సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ద్వారా పదవ తరగతి చదువుతున్న కోమటిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారు అందించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలు విద్యార్థులకు పదో తరగతి పరీక్షలకు మంచిగా ఉపయోగపడతాయని,కావున విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి శ్రేణిలో ఉత్తీర్ణులు అయి ధాతల సహకారానికి తగిన న్యాయం చేయాలని తెలిపారు.రోటరీ క్లబ్ ద్వారా పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడానికి తగిన చొరవ చూపిన హిందీ ఉపాధ్యాయులు బలరాం మరియు సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులను సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి గోలి,ఇల్లెందుల నరేందర్,సట్ల రంగయ్య,మద్ది మాధవ్, దామెరుప్పుల దయాకర్,పిఇటి ఎల్పుకొండ మధుకర్ లు ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు మంచి శ్రేణిలో ఉత్తీర్ణులు అవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో 13వ రోజుకు చేరిన అన్న ప్రసాద వితరణ

**-పులి మేడు గురు స్వాముల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం-**



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్02(తరంగాలు)** మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో 13వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను సోమవారం గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలో ఎన్ ఎస్ వి రమేష్ నేతాజీ కూరగాయల మార్కెట్ వారు అంగరంగ వైభవంగా భజనలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,బండారు కుశలయ్య గుడిపాటి నవీన్ సహకారంతో నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు,చల్లా కృష్ణ, 25 వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి,సుబ్బారెడ్డి,మారుతి వెంకట్ రెడ్డి,ఐ మొబైల్ శ్రీనివాస్ మిత్ర,హరీష్ నవీన్,మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నటుడు నిర్మాత సామాజిక వేత్త డాక్టర్ మూసా అలీ ఖాన్ కు సత్కారం



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 02,(తరంగాలు):** ఆర్ కె కళా ఫౌండేషన్ చైర్మన్ విశ్వ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ నాట్య కళా వైభవం కార్యక్రమం లో డాక్టర్ మూసా ఆలీ ఖాన్ విశిష్ట అతిథిగా పాల్గొని అవార్డు గ్రహీతలకు అవార్డులు ప్రదానం చేశారు.మిర్యాలగూడ వాసి నటుడు ,నిర్మాత డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ ఈ సత్కారం ఈ గౌరవం కళాకారుల అభిమానం ఎన్నటికీ మరువలేనని ఇంకా బాధ్యతతో కళా రంగంలో తన వంతు కృషి చేస్తానని ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం గా భావిస్తు న్నానన్నారు.ఇంత గొప్ప కార్యక్రమం లో పాల్గొనడం గర్వంగా ఉందనీ, నన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు సినిమా పిఆర్ ఓ లకు నాతోటి కళాకారులకు గాయనీ గాయకుల కు పుర ప్రముఖులకు సాహితీ ప్రియులకు సామాజిక మాధ్యమాల్లో నన్ను ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్నవారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంజేపి ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు





**ఐనవోలు,02డిసెంబర్,(తరంగాలు ):** అక్టోబర్ 23నుండి 29వ తేదీ వరకు జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మ జ్యోతి బాపులే అంతర్ పాఠశాలలో అండర్ 14,17,19 ఇయర్స్ కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, టెన్నికైట్,అథ్లెటిక్స్ క్రీడలు జరిగాయి.ఈ పోటీలలో 18 స్కూళ్ల నుండి దాదాపుగా 600 ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.అందులో భాగంగా మహాత్మ జ్యోతి బాపూలే ఐనవోలు బాలుర పాఠశాల నుండి అండర్ 17 కబడ్డీ పోటీలో పి. సిద్దు 9వ తరగతి,బి. తులసి రామ్ 10వ తరగతి,అండర్ 17 వాలీబాల్ లో అభినేష్ 10వ తరగతి,అండర్ 14 కబడ్డీ క్రీడలో రాకేష్ 8వ తరగతి,అండర్ 14 ఖోఖో లో వి. హేమంత్ 8వ తరగతి,బి.కార్తీక్ 8వ తరగతి,200మీటర్లు రన్నింగ్ పోటీలో బి. కార్తీక్ 8వ తరగతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 3వ తేదీ నుండి 6 వ తేది వరకు తుర్కపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.వీరిని ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత,ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని అభినందించారు.

## ఆర్టిఐ కమిషనర్లను వెంటనే నియమించాలి



**హైదరాబాద్,02డిసెంబర్ (తరంగాలు):** సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని మాదగోని సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాదగొని సత్యం మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,యాదగిరి ముదిరాజ్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు.. : తమన్నా

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.



# అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే శ్రీలీల సందడి


టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. సీజన్ 4లో ప్రతీ ఎపిసోడ్‌కు ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ వెళ్తున్నాడు. ఇప్పటివకే పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. తాజాగా శ్రీలీల, నవీన్ పొలిశెట్టితో కొత్త ఎపిసోడ్ చేసింది బాలకృష్ణ టీం. ఎపిసోడ్ 6 ప్రోమోను విడుదల చేశారు. మీరు ఎమ్మెల్యే..నేను ఎమ్మెల్యే.. మీరు మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. నేను మెంబర్ ఆఫ్ లాస్ట్ బెంచ్ అసోసియేషన్.. అంటూ ఫన్ టైమింగ్ కామెడీతో షురూ అయింది ప్రోమో. రియల్ లైఫ్‌లో చిట్టీ దొరికిందా..? అని నవీన్ పొలిశెట్టి అడిగాడు బాలకృష్ణ. డేట్‌కు వెళ్దామన్నామనుకో ఏ యాక్టర్‌ను తీసుకొని వెళ్తామని అడిగితే.. మనం ఇప్పటికే డేట్‌లో ఉన్నామంటున్నాడు నవీన్ పొలిశెట్టి. బాలయ్యతో శ్రీలీల, నవీన్ పొలిశెట్టి సరదా చిట్‌చాట్, ఆటపాటతో సాగుతున్న సీజన్ 4 ఎపిసోడ్ 6 ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఫుల్ ఎపిసోడ్ డిసెంబర్ 6న విడుదల కానుంది. ఇప్పటికే ఈ షోలో ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు, మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, కోలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ సందడి చేశారని తెలిసిందే.

# చాలా బాధగా ఉంది..

## -మిస్ యూ.. హీరోయిన్ ఆషికా రంగనాథ్ కామెంట్స్..

ఆషికా రంగనాథ్.. కన్నడలో క్రేజీ బాయ్ అనే సినిమా ద్వారా కథానాయికగా పరిచయమైంది. ఆ తర్వాత తన మాతృభాషలోనే ఎన్నో ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కళ్యాణ్ రామ్ సరసన డేవిల్ అనే చిత్రంలో నటించింది. కానీ ఈ మూవీ అంతగా మెప్పించలేదు. దీంతో ఆషికాకు సరైన గుర్తింపు రాలేదు. కానీ ఆ తర్వాత నాగార్జున జోడిగా నా సామిరంగా సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. దీంతో తెలుగులో ఆషికాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత తమిళంలో యంగ్ హీరో అధర్వకు జంటగా పట్టత్తు అరసన్ చిత్రంలో నటిస్తుంది. అలాగే సిద్ధార్థ్ జోడిగా మిస్ యూ సినిమాలో నటిస్తుంది. మిస్ యూ సినిమా నవంబర్ 29న విడుదల కావాల్సి ఉంది. కానీ తమిళనాడులో తుఫాన్ అనుకూల పరిస్థితులు కారణంగా చిత్రవిడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా వాయిదా పై స్పందించిన ఆషికా.. మిస్ యూ చిత్రం వాయిదా పడడం ఎంతో బాధ కలిగించింది. అంతా బాగానే జరుగుతుందని నమ్ముతున్నాను. ఇంతకుముందు నిర్ణయించిన విడుదల తేదీ కంటే ఇంకా మంచి తేదీ వస్తుంది అని అన్నారు.





# 8 ఏండ్ల తరువాత ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం. దాదాపు 8 ఏండ్ల గ్యాప్ తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు ఉపేంద్ర. మనోహరన్- శ్రీకాంత్ కేపి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్రకు జోడీగా రీష్మా నానయ్య నటిస్తుంది. కాంతర ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి వార్నర్ పేరిటా టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. అనే ఫిక్షనల్ వరల్డ్‌లో ఈ సినిమా స్టోరీ ఉండనున్నట్లు తెలుస్తుంది. గ్లోబల్ వార్మింగ్, ఏఐ, కరోనా, ఆర్థిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధాలతో ముగిసిన అనంతరం 2040లో భూమి ఎలా ఉండబోతుంది.. ప్రజలు ఎలా జీవిస్తున్నారు. భూమిని కాపిటలిస్ట్‌లు లాక్కోని ఎలా నాశనం చేశారు అనేది ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ వరల్డ్‌లో ఉపేంద్ర పవర్‌ఫుల్ రోల్‌గా కనిపించబోతున్నాడు. మరోవైపు ఈ సినిమాను డిసెంబర్ 20 న తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# హెబ్బా వయ్యారాలు మాములుగా లేవుగా..

## కుర్రాళ్ళ గుండెలు భద్రం

అందాల భామ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ అమ్మడి అందానికి ఫిదా కానీ కుర్రాడు ఉండడు. కుమారి 21 ఎఫ్ సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది అందాల భామ హెబ్బా పటేల్.అంతకు ముందు అలా ఎలా అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇక కుమారి 21 ఎఫ్ సినిమా ఈ ముద్దుగుమ్మ క్రేజ్ ను డబుల్ చేసింది. సుకుమార్ రైటింగ్స్ పై తెరకెక్కిన ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ అమ్మడు. ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది ఈ వయ్యారి.కుమారి 21 ఎఫ్ సినిమా తర్వాత చాలా మంది కుర్రాళ్ళు హెబ్బా పటేల్ కోసం గూగుల్ ను గాలించారు. అంతలా క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ సినిమా తర్వాత వరుసగా ఆఫర్స్ క్యూ కట్టాయి ఈ చిన్నదానికి. కానీ హీరోయిన్ గా అంతగా సక్సెస్ కాలేకపోయింది. రామ్ హీరోగా నటించిన రెడ్ అనే సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి మెప్పించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాతో ఎక్కువగా అభిమానులతో టచ్ లో ఉంటుంది. ఈ క్రమంలోనే కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ వయ్యారి.సోషల్ మీడియాలో హెబ్బా చేసే రచ్చ అంతా ఇంత కాదు. ఈ బ్యూటీ తన గ్లామర్ తో కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చుతోంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ వయ్యారి భామ.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**